ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో వెలువడే అవకాశం ఉందని, మంచి వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

2. తెలంగాణలో గౌరవెల్లి సహా.. పలు సాగునీటి ప్రాజెక్టులకు త్వరగా పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ రోజు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

3. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వైద్య సిబ్బందిని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు.

4. ప్రముఖ బాలీవుడ్ నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ధర్మేంద్ర ఈ ఉదయం ముంబైలోని తన నివాసంలో కన్నుమూశారు.

-----------------------

**రేవంత్ రెడ్డి**

అతి త్వరలో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని, మంచి వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సాయంత్రం వికారాబాద్ జిల్లా కొడంగల్లో పర్యటించిన ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు. శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత

ప్రాముఖ్యత ఇస్తోందని అన్నారు. కొడంగల్ కు ఇటీవలి కాలంలో అనేక విద్యాసంస్థలను తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోనే ఏకైక సైనిక్ స్కూల్ కొడంగల్ లో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఢిల్లీకి నోయిడా మాదిరిగా హైదరాబాద్ కు కొడంగల్ ను రూపొందించనున్నట్లు చెప్పారు. త్వరలోనే కొడంగల్ కు రైలు కూత వినిపించేలా చర్యలు జరుగుతున్నాయన్నారు.

**బైట్ - రేవంత్ రెడ్డి**

అంతకు ముందు.. మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న ఆర్టీసీ బస్సును ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గంలో 103 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మిడ్ డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

**జీఎస్**

--------------------------

**పొన్నం**

తెలంగాణలో గౌరవెల్లి సహా.. ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు త్వరగా పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని.. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శి తన్మయికుమార్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సెక్రెటరీ కోఆర్డినేషన్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్.. ఢిల్లీలో తన్మయికుమార్‌ను కలిశారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు, వాటికి సంబంధించిన అనుమతులపై చర్చించారు. ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేస్తే.. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించే అవకాశాలు పెరుగుతాయని కార్యదర్శికి వివరించినట్టు మంత్రి తెలిపారు.

**పీఎస్**

---------------------------

**బండి**

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోకుండా సిబ్బంది సరైన సదుపాయాలు, వైద్య సేవలు అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులను జిల్లా కలెక్టర్ పమేల సత్పతితో కలిసి కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పలు అధునాతన వైద్య సేవలను కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ...

**బైట్ - బండి సంజయ్ కుమార్**

**పీటీసీ - కరీంనగర్**

-------------------------------

**IRISET :**

రైల్వే భద్రతను సుస్థిరం చేయటంలో ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్స్ (IRISET) కీలక పాత్ర పోషిస్తోందని అంతరిక్ష విభాగం కార్యదర్శి Dr V నారాయణన్ అన్నారు. సికింద్రాబాద్ లోని IRISET 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ రోజు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... విస్తృత రైల్వే నెట్ వర్క్ లో, భద్రతకు ప్రాధాన్యతతో నిరాటంకంగా సేవలు అందించటంలో IRISET అమూల్య సేవలు అందిస్తోందని ఇందుకు అంతరిక్ష రంగంలో నెలకొన్న ప్రగతి దోహదం చేసిందని చెప్పారు.

**(Soundbyte- నారాయణన్)**

**MSL**

-------------------

**జూపల్లి**

దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన దివ్యాంగుల సంఘ భవనాన్ని మంత్రి ఈరోజు ప్రారంభించారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

**పీటీసీ -** నిర్మల్

----------------------

**కార్మిక చట్టాలు**

కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేయడం పట్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంతోషం వ్యక్తం చేశారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ... ఆడ మగ తేడా లేకుండా సమానంగా ఇవ్వడం చాలా సంతోషకరమైన. విషయం అన్నారు.

**బైట్ - కడారి రాములు**

**పీటీసీ - సిరిసిల్ల**

--------------------

**కాళోజి హెల్త్ యూనివర్సిటీ**

వరంగల్ లోని కాళోజి హెల్త్ యూనివర్సిటీలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కాళోజి హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో అవకతవకలు జరిగాయని వచ్చిన వార్తలపై ప్రభుత్వ ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు.

**పీటీసీ – వరంగల్**

---------------------------

**ఆదిలాబాద్ జిల్లా**

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో సీలింగ్ ఫ్యాన్ ఊడి ఓ శిశువుపై పడిపోయి తీవ్ర గాయాలైన ప్రమాదాన్ని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఈ సంఘటన ప్రభుత్వ ఆరోగ్య సంస్థల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యాన్ని, రోగుల భద్రతను కాపాడాల్సిన రాష్ట్ర బాధ్యతల ఉల్లంఘనను సూచిస్తుందని కమిషన్ నిర్ధారించింది.

**డెస్క్**

-------------------------

**ఆడిట్ వారోత్సవాలు**

భారత ఆడిట్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ అధ్వర్యంలో హైదరాబాద్ లో ఆడిట్ వారోత్సవాలు ఈ రోజు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు ప్రసంగిస్తూ...

ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడంలో స్వతంత్ర ఆడిట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

**MSL**

---------------------------

**కేటీఆర్**

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు గ్రేటర్ హైదరాబాద్ నేతలతో సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఈ భేటీకి హాజరయ్యారు. రేపు జరుగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై ప్రధానంగా చర్చించారు.

**పీటీసీ -** హైదరాబాద్

--------------------------------

**ఆది**

ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొంటుందని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తిప్పాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలకమైందని పేర్కొన్నారు.

**పీటీసీ - సిరిసిల్ల**

-------------------

**ధర్మేంద్ర**

ప్రముఖ నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ధర్మేంద్ర ఈ ఉదయం ముంబైలోని తన నివాసంలో కన్నుమూశారు. 89 ఏళ్ల ఆయన ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ ఈ నెల మొదటివారంలో బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరారు. నటుడి మరణాన్ని ధృవీకరిస్తూ దర్శకుడు-నిర్మాత కరణ్ జోహార్ ఇన్‌స్టాగ్రామ్‌లో, ఇది ఒక యుగం ముగింపు అని భావోద్వేగ పోస్ట్

చేశారు. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ధర్మేంద్ర నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది.

**ఎస్ఎస్డీ**

-----------------------------

**ధర్మేంద్ర సంతాపాలు**

ప్రముఖ బాలీవుడ్ నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ధర్మేంద్ర మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర మరణంతో భారతీయ సినిమాలో ఒక యుగం ముగిసిందని సామాజిక మాద్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. అలాగే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సమాచార ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా ప్రముఖ నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ధర్మేంద్ర మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

**ఎస్ఎస్డీ**

------------------------------

**పత్తిపాక**

రాష్ట్ర ప్రభుత్వం  నిర్వహిస్తున్న ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతికోత్సవంలో, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కవి, కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత, డాక్టర్ పత్తిపాక మోహన్ పాల్గొన్నారు. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, త్రిపుర, మణిపూర్, మేఘాలయ, సిక్కిం రాష్ట్రాలకు చెందిన సాహితీవేత్తలు, జాతీయపురస్కార గ్రహీతలు, సినీనటులు, దర్శకులు పాల్గొన్నారు. రాజ్ భవన్ లో  ఆహ్వానించిన 10 మంది తెలుగు కవుల్లో మోహన్ ఒకరు.

**పీటీసీ -** సిరిసిల్ల

-----------------------------